క్లుప్తంగా

హైమాస్ట్ లైట్లు ప్రారంభం



లైట్లను ప్రారంభిస్తున్న వీడీసీ సభ్యులు

డిచ్‌పల్లి: మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లిలో గ్రామ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆదివారం ప్రారంభించారు. కార్యక్రమంలో వీడీసీ సభ్యులు బూస సుదర్శన్, నర్సారెడ్డి, గడ్డం కిష్టారెడ్డి, జంగం శాంతయ్య శ్రీనివాస్, గిరి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

సిరికొండ: మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదురుగా గల కాలనీలో సీసీ డ్రైనేజీ నిర్మాణ పనులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి డ్రైనేజీ నిర్మాణానికి రూ.5 లక్షలు నిధులు మంజూరు చేశారని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మొట్టల రాము తెలిపారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బాకారం రవి, నాయకులు గ్యామ శోభన్, ఆసిఫ్, రాజేందర్‌గౌడ్, బాకారం సంతోష్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.


మాల మహానాడు ఆధ్వర్యంలో ఇఫ్తార్



ఇఫ్తార్ విందులో పాల్గొన్న మైనార్టీలు

నిజామాబాద్ నాగారం: మాల మహానాడు జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆదివారం ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మైనార్టీలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఎంపీజే మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ అండ్ జామతే ఇస్లామి హింద్ నాయకులు షేక్ హుస్సేన్, జహీర్, సజ్జద్, సోషల్ వర్కర్ బంగారు సాయిలు, మాల మహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గైని గంగారాం, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీరడి లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, నగర అధ్యక్షులు సక్కి చంద్రశేఖర్, కోనేరుసాయి కుమార్, రవి, తదితరులు పాల్గొన్నారు

హెడ్గేవార్‌కు ఘన నివాళి



హెడ్గేవార్ చిత్రపటానికి పూలమాలవేస్తున్న దిలీప్‌శాస్త్రి, తదితరులు

నిజామాబాద్ రూరల్: రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) వ్యవస్థాపకుడు డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవార్ 136వ జయంతిని ఆదివారం బడారాంమందిరంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి హెడ్గేవార్ వంశస్తులైన హెడ్గేవార్ దిలీప్‌శాస్త్రి, రాంమందిర్ పీఠాధిపతి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఉగాది పర్వదినాన డాక్టర్ హెడ్గేవార్ కందకుర్తి గ్రామంలో వేద అగ్నిహోత్రి బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. గత రెండు సంవత్సరాలుగా బడా రాంమందిర్ పీఠాధిపతుల ఆధ్వర్యంలో హెడ్గేవార్ జయంతిని జరుపుకుంటున్నారని దిలీప్‌శాస్త్రి పేర్కొన్నారు.

అనారోగ్యంతో పదో తరగతి విద్యార్థి మృతి



శ్రీహర్ష(ఫైల్)

ఇందల్వాయి: గన్నారం గ్రామానికి చెందిన శ్రీహర్ష(15) అనే విద్యార్థి పదవ తరగతి పరీక్షలు రాస్తుండగా అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందాడు. వివరాలు.. రాజ ప్రసాద్, లహరి దంపతుల కుమారుడు శ్రీహర్ష.. ఇంగ్లీష్ పరీక్ష రాస్తుండగా కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్ర అస్వస్థతకు గురవడంతో నిజామాబాద్‌కు తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని నిమ్స్‌కి తరలించి చికిత్స అందిస్తుండగా మృతి చెందాడు. శ్రీహర్ష తండ్రి రాజ ప్రసాద్ దుబాయ్ నుంచి రాగానే ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు. శ్రీహర్ష మృతి పట్ల తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.



సిరికొండలో పంచాంగ శ్రవణంలో పాల్గొన్న గ్రామస్తులు



నీలకంఠేశ్వరాలయంలో భక్తులకు ఉగాది పచ్చడిని పంపిణీ చేస్తున్న హిందూవాహిని కార్యకర్తలు

విశ్వావసు ఉగాది వేడుకలు



నగరంలోని ఇందూరు తిరుమలలో నృత్య ప్రదర్శన చేస్తున్న చిన్నారులు

సాక్షి నెట్‌వర్క్:విశ్వావసు నామ ఉగాది వేడుకలు అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాల వద్ద నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ప్రజలు పాల్గొన్నారు. ఇళ్ల వద్ద షడ్రుచుల పచ్చడిని తయారు చేసి బంధు మిత్రులతో కలిసి సేవించారు. ఆలయాల వద్ద సామూహికంగా ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు. పురోహితులు ఆలయాల వద్ద పంచాంగ శ్రవణం వినిపించారు. పండుగ సందర్భంగా ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.



ధర్పల్లిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..

పలు గ్రామాల్లో జడకొప్పులాట ఆడారు. కుస్తీ పోటీలు నిర్వహించారు.





ధర్పల్లిలో రామారావు మహరాజ్ విగ్రహంవద్ద పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు , బ్రాహ్మణపల్లిలో హనుమాన్ స్వాములు శోభాయాత్ర



సారంగాపూర్ హనుమాన్ ఆలయం వద్ద ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న స్వామి వివేకానంద యూత్



ఎల్లారెడ్డిపల్లెలో..



పడకల్‌లో జడకొప్పు ఆడుతున్న గ్రామస్తులు



కొండూర్‌లో ..



మంచిప్పలో ఎడ్ల బండ్ల ఊరేగింపు ప్రదర్శన



నగర చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం ఆధ్వర్యంలో ..

ఉత్తర తిరుమల క్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే



పంచాంగం వింటున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, కాంగ్రెస్ నేతలు

నిజామాబాద్ రూరల్: ఉగాది పురస్కరించుకొని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి గంగాస్థాన్‌లోని ఉత్తర తిరుమల క్షేత్రాన్ని ఆదివారం రాత్రి దర్శించుకొని పంచాంగ శ్రావణం విన్నారు. ఈ సందర్భంగా గూపన్‌పల్లి గ్రామానికి వెళ్లిన హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు ఎమ్మెల్యేను గజమాలతో సన్మానించి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్‌గౌడ్, నేతలు మునిపల్లి సాయిరెడ్డి, దొడ్డు లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం పుస్తకాల పంపిణీ



పుస్తకాలను అందజేస్తున్న నవ్య బుక్ స్టాల్ యజమాని గంగాధర్

నిజామాబాద్ రూరల్: ఉగాదిని పురస్కరించుకొని ఆదివారం బ్రాహ్మణులకు పంచాంగం పుస్తకాలను నవ్య బుక్ స్టాల్ యజమాని గంగాధర్ అందజేశారు. పది సంవత్సరాలుగా ప్రతి యేటా పంచాంగం పుస్తకాలకు పూజలు నిర్వహించి బ్రాహ్మణులకు అందజేసే కార్యక్రమాన్ని ఆయన నిర్వహిస్తున్నారు. పండితులు గోవిందుల శ్రీవత్స, గోపాలం విజయ భూషణ్, లక్ష్మీ చరణ్, గోపాలం ప్రసాద్, సేనాపతి శ్రీనివాసాచార్య తదితరులు పాల్గొన్నారు

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

సీపీ సాయి చైతన్య



బోధన్‌లోని ఈద్గా వద్ద ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సీపీ సాయి చైతన్య

బోధన్‌టౌన్(బోధన్): ముస్లిములు రంజాన్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలని నిజామాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పోతరాజు సాయి చైతన్య అన్నారు. బోధన్‌లోని ఈద్గాతోపాటు ప్రార్థనా మందిరాలను ఆదివారం ఆయన సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. పండుగ నిర్వహణ ఏర్పాట్లపై మత పెద్దలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. రంజాన్ సందర్భంగా బోధన్ డివిజన్‌లో 300 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా దారిమళ్లింపు ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. సీపీ వెంట ఏసీపీ శ్రీనివాస్, ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, సీఐ వెంకట నారాయణ, మత పెద్దలు మహమ్మద్, ఈద్గా అధ్యక్షుడు అలీం రాజా తదితరులు ఉన్నారు.

భీమ్‌గల్‌కు ఎమ్మెల్యే రాక

మోర్తాడ్: బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్‌రెడ్డి సోమవారం భీమ్‌గల్, బాబాపూర్‌లలో నిర్వహించే రంజాన్ వేడుకలలో పాల్గొననున్నారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొన్కంటి నర్సయ్య తెలిపారు.

భీమ్‌గల్ తైబజార్ వేలం ధర రూ.9.91లక్షలు

మోర్తాడ్: భీమ్‌గల్ మున్సిపాలిటీ పరిధిలో తైబజార్ వసూలు చేయడానికి వేలం పాటను నిర్వహించగా ఈసారి రూ.9.91లక్షలకు వేలం ధర ఖరారైనట్లు కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. రెండు రోజుల కింద వేలం పాట నిర్వహించగా గత ఆర్థిక సంవత్సరం కంటే 10 శాతం ఎక్కువ ఆదాయం మున్సిపాలిటీకి లభించనుందని ఆయన తెలిపారు.

నేడు సాలూర సొసైటీ మహాజన సభ

బోధన్: సాలూర సొసైటీ మహాజన సభ చైర్మన్ అల్లె జనార్దన్ అధ్యక్షతన సోమవారం ఉదయం 10.30 గంటలకు సొసైటీ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నట్లు సొసైటీ సీఈవో బస్వంత్‌రావు పటేల్ తెలిపారు. సంఘ డైరెక్టర్లు, సభ్యులు, రైతులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

‘సెల్ టవర్’ల పన్ను ఎగవేత

- ఆదాయం కోల్పోతున్న గ్రామ పంచాయతీలు
- పట్టించుకోని అధికారులు

నందిపేట్(ఆర్మూర్): రూ.కోట్లలో వ్యాపారం చేస్తున్న సెల్‌ఫోన్ నెట్‌వర్క్ కంపెనీలు జీపీలకు ఏడాదికోసారి చెల్లించాల్సిన పన్నులను ఎగ్గొడుతున్నాయి. నందిపేట మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలో పలు కంపెనీలకు చెందిన సుమారు 50 సెల్‌ఫోన్ టవర్లున్నాయి. జీపీ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా వాటికి సంబంధించిన పన్నులు వసూలు కావడం లేదు. ఎప్పుడూ ఇంటి పన్నుల వెంటపడే సిబ్బంది సెల్‌ఫోన్ టవర్ల పన్నుల వసూలు కోసం ఎందుకు ప్రయత్నించడం లేదో అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు.

ఏడాదికి రూ.2వేలకు పైగా పన్ను

మండల కేంద్రంలో పది సెల్ టవర్లు ఉన్నాయి. ఆయా కంపెనీలు ఒప్పందాలు కుదుర్చుకుని ఒక్క టవరుకే ఆయా కంపెనీలకు చెందిన టవర్ల పరికరాలను అమర్చుకుని రూ. కోట్లలో వ్యాపారం చేస్తున్నాయి. టవరు ఏర్పాటు చేసే స్థలంలో టవరుతో పాటు జనరేటర్, గది నిర్మాణం అంతా కలిపి సుమారు 200 నుంచి 400 గజాల స్థలంలో ఉన్నాయి. పంచాయతీ లెక్కల ప్రకారం ఎంత చిన్న పంచాయతీకి అయినా ఏడాదికి కనీసం రూ. 2 వేలకు పైగా పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఒక్క మండల కేంద్రంలోనే ఒక్కో టవర్‌కు ఏడాదికి రూ.30 వేల వరకు ఆదాయం పోతోంది. అలాగే మండలంలోని సెల్ టవర్ల మూలంగా గ్రామపంచాయతీలకు ఏడాదికి సుమారుగా రూ.లక్ష నుంచి రూ.రెండు లక్షల ఆదాయం కోల్పోతున్నాయి.

అనుమతులతో పాటు రూ.10 వేలు..

సెల్ టవర్ నిర్మాణానికి ముందుగా టవర్ ఏర్పాటు చేసిన స్థలానికి సంబంధించిన పత్రాలతోపాటు జీపీ అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలి. గ్రామపంచాయతీ సెల్ టవరు నుంచి పంచాయతీకి రూ. 10వేలు రుసుం కట్టించుకోవాల్సి ఉంటుంది. డబ్బులు చెల్లించగానే రసీదు ఇచ్చి అక్కడున్న విస్తీర్ణాన్ని బట్టి ఏడాదికి ఎంత పన్ను అనేది అప్పుడే గుర్తించాల్సి ఉంటుంది. ఆ తర్వాత ప్రతి ఏడాది పంచాయతీకి టవర్ల కంపెనీల నుంచి పన్ను కట్టించుకోవాలి. కానీ కొన్ని టవర్లకు అనుమతులు లేకుండానే ఏర్పాటు చేసుకుని దర్జాగా నడిపించుకుంటున్నారు. దీంతో జీపీకి రావాల్సిన ఆదాయాన్ని మర్చిపోయి అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కంపెనీల నుంచి గ్రామాలకు పన్ను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు చేపడతాం..

సెల్‌టవర్ల బకాయిలు వసూలు చేసేలా పంచాయతీ సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. పన్నులు వసూలు అయ్యేలా చర్యలు తీసుకుంటాం. సెల్ టవర్ల పన్నుల వసూలుతో పంచాయతీలకు కూడ ఆదాయం సమకూరుతుంది.

– శ్రీనివాసరావు, ఎంపీడీవో, నందిపేట మండలం

సనాతన ధర్మ పరిరక్షణలో ముందుండాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

సుభాష్‌నగర్: సనాతన ధర్మం, సాంప్రదాయాలను కాపాడటంతో ప్రతి ఒక్కరూ ముందుండాలని నిజామాబాద్ అర్బన్ బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఆదివారం విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కరించుకుని ఆర్య వైశ్య సంఘం పట్టణం(నాందేవ్‌వాడ) ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యుగానికి ఆరంభం పలికిన రోజు ఉగాది అని, చైత్ర శుక్లపక్ష పాడ్యమి నాడు ఉగాదిని జరుపుకుంటామన్నారు. జీవితం అంటేనే సుఖదుఃఖాల కలయికని పేర్కొన్నారు. నేటి నుంచే కొత్త సంవత్సర పంచాంగం కూడా మొదలవుతుందని తెలిపారు. సంవత్సరమంతా వ్యాపార అభివృద్ధిలో, అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

గిరిపుత్రులకు పార్టీ అండగా ఉంటుంది

రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి



మల్కాపూర్‌లో ఉగాది కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నిజామాబాద్ రూరల్: గిరిపుత్రులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. ఆదివారం రూరల్ మండలంలోని మల్కాపూర్‌లో సేవాలాల్ మహరాజ్ రామారావు మహారాజ్ జగదాంబ దేవి 29వ ఉగాది వార్షికోత్సవం సందర్భంగా భోగ్‌భండార్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బంజారాలకు పోడుభూముల పట్టాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దేనని అన్నారు. లంబాడీలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని అన్నిరంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బాబుసింగ్ మహరాజ్, నిజామాబాద్ ఆదివాసి గిరిజన చైర్మన్ యాదగిరి నాయక్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పగంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, పీసీసీ కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ మండలం అధ్యక్షులు ఎల్లయ్య, కుమార్ రెడ్డి, నవీన్ గౌడ్ తదితరులున్నారు.

చలి వేంద్రాలు ప్రారంభం



తూంపల్లిలో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్సై రామ్

సిరికొండ: తూంపల్లిలో హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్సై ఎల్.రామ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలన్నారు. గ్రామానికి చెందిన హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ రక్తదానం, వైద్య శిబిరాల ఏర్పాటు, పేద విద్యార్థులకు విద్యలో సహకారం లాంటి వివిధ రకాల సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఫౌండేషన్ చైర్మన్ అయినాల శ్రీకాంత్, వినోద్, రవి, రాజు, మహేష్, మహిపాల్, ప్రశాంత్, హరీష్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

మిట్టపల్లిలో..



మిట్టపల్లిలో ప్రారంభిస్తున్న పూర్వ విద్యార్థులు

డిచ్‌పల్లి: మిట్టపల్లిలో ఆదివారం 2011- 12 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. గ్రామ బస్టాండ్ ఆవరణలో ప్రారంభించిన చలివేంద్రం ద్వారా వేసవికాలంలో ప్రజలకు మినరల్ వాటర్‌ను అందించనున్నట్లు వారు తెలిపారు. పూర్వ విద్యార్థులు శ్రీనివాస్ గౌడ్, రవీందర్, శ్రీకాంత్, ప్రశాంత్, రుతురాజ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	91,400	వెండి(కిలో)	1,05,000
22 క్యారెట్స్	83,360		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సిడ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	70	120
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	30	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	35	60			

– సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.45, 1.20, 4.20, 7.20, 10.20
- స్క్రీన్-2 వీర ధీర శూరన్(తెలుగు)-10.50, 7.40
- రాబిన్‌హుడ్(తెలుగు)-1.40
- ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-4.20, 10.30
- స్క్రీన్-3 వీర ధీర శూరన్(తెలుగు)-1.30
- రాబిన్‌హుడ్(తెలుగు)-4.30, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 రాబిన్‌హుడ్(తెలుగు)-10.10, 1.20, 4.30, 7.40, 10.50
- స్క్రీన్-2 ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-10.10
- కోర్ట్(తెలుగు)-1.45
- స్క్రీన్-3 వీర ధీర శూరన్-పార్ట్-2 -10.05, 4.10, 7.30, 10.50
- మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-1.25
- స్క్రీన్-4 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.00
- ఎల్-2 ఎంపురాన్ -12.45, 7.25, 11.00
- కోర్ట్(తెలుగు)-4.20

లలితామహల్ కోర్ట్, దేవి రాబిన్‌హుడ్

నటరాజ్ షణ్ముఖ, విజయ్ మ్యాడ్ స్క్వేర్